## క్లుప్తంగా

### భక్తిభావం పెంపొందించుకోవాలి



పూజలు చేస్తున్న మాజీ మంత్రి జోగురామన్న

జైనథ్: ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. మండలంలోని గిమ్మ గ్రామంలో బుధవారం నిర్వహించిన దత్తాత్రి మహరాజ్ పుణ్యతిథి వారోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. స్థానిక నాయకులు, గ్రామస్తులతో కలిసి పూజలు నిర్వహించారు. ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, నాయకులు సర్సన్ లింగారెడ్డి, పురుషోత్తం, కోల భోజన్న, రమేశ్, యాసం నర్సింగ్‌రావు తదితరులు ఉన్నారు.

### ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సభ్యులు

బజార్‌హత్నూర్: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని గులాబ్‌తాండ గ్రామంలో బుధవారం హనుమాన్ ఆలయం కలశ శిఖరం పూజలో ఆయన పాల్గొన్నారు. ఆయన్ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. తర్వాత ఎమ్మెల్యే చందునాయక్ తాండ, కొలాంగూడ, ఇంద్రానగర్ గ్రామాల్లో పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. మాజీ సర్పంచులు అనిత కవింధర్, జ్ఞానేశ్వర్, పరచ సాయన్న, విద్యాసాగరా, దీసీ రమణ, భూమన్న, యోగేశ్వర్, పాల్వే మారుతి, జనార్దన్, భోజన్న, ఉపేందర్, అరున్, ప్రభు, రాజారాం పాల్గొన్నారు.

### వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న భద్రేశ్వర్‌రావు

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాది, పౌర సమాజం సభ్యుడు వెండీ భద్రేశ్వర్ రావు అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో బుధవారం వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడానికి కృషి చేస్తున్న జన విజ్ఞాన వేదిక సభ్యులను అభినందించారు. విద్యార్థులు సెలవుల్లో సెల్‌ఫోన్లు, టీవీలకు అతుక్కుపోకుండా, చెడు మార్గాలకు వెళ్లకుండా ఉపయోగపడే అంశాలను బోధించాలని సూచించారు. జిల్లా సైన్స్ అధికారి రఘురమణ, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి నూతుల రవీందర్, కోశాధికారి కత్తి శ్రీధర్ బాబు, జిల్లా బాధ్యులు శ్రీనివాస్, పెంటపర్తి ఊశన్న, ఉమాకాంత్, మెస్రం రాజు, సురేశ్, సంతోశ్, రవీందర్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఓటు హక్కు వినియోగించుకోవాలి



పోలింగ్ కేంద్రం వద్ద ఎలక్షన్ అబ్జర్వర్

జైనథ్: పార్లమెంట్ ఎన్నికల్లో అర్హులందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ రాజేంద్ర విజయ్ అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. తర్వాత జైనథ్‌లో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి వసతులపై ఆరా తీశారు. అనంతరం స్థానికులతో మాట్లాడి, ఎన్నికలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ శ్యాంసుందర్, సీఐ డి.సాయినాథ్ ఉన్నారు.

### సమస్యలు పరిష్కరిస్తాం

నేరడిగొండ: బోథ్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. మండలంలోని తేజాపూర్ గ్రామాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బీసీ సంఘం నేతలు, గ్రామస్తులు ఆయన్ను సన్మానించారు.

# ఎర్రజెండా రెపరెపలు

- కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

ఎదులాపురం: గ్రామగ్రామాన అరుణ పతాకాలు నింగికెగిసి రెపరెపలాడాయి. జిల్లా వ్యాప్తంగా మేడే వేడుకలను కార్మికులు బుధవారం ఘనంగా నిర్వహించారు. వివిధ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో యూనియన్ల నాయకులు, ఎర్ర జెండాలను ఎగురవేశారు. హక్కుల కోసం పోరాడి అసువులుబాసిన వారికి నివాళులర్పించారు.

- ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు కోడ్‌ల రద్దు కోసం పోరాటాలు ఉధృతం చేయాలన్నారు. అంతకుముందు పట్టణ పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట నారాయణ, జిల్లా నాయకులు సుభాష్, అనుబంధ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.
- జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంతోపాటు వ్యవసాయ పరిశోధన స్థానం, ఆర్టీసీ డిపో (ఎస్‌డబ్ల్యూఎఫ్), మున్సిపల్, రిమ్స్ సంఘ భవనం ఎదుట మేడే వేడుకలు నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో హక్కులను సాధించుకుందామన్నారు. అక్రంఖాన్, దేవిదాస్, పోచన్న, సుమన్‌తాయి, గంగన్న, శరత్, భీంరావు, ఊషన్న, ఆశన్న, స్వామి, నగేశ్, మల్లేశ్, అజీం, జనార్దన్, జీవన్, సదానంద్, శ్రీకాంత్, పార్వతి పాల్గొన్నారు.
- జిల్లా కేంద్రంలోని సీపీఎం ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకోల్ల జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్,, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు, కిరణ్, బంది దత్తాత్రి, మంజుల, హరిఫా బేగం పాల్గొన్నారు.
- ఏఐటీయూసీ, అనుబంధ సంఘాలు హమాలీ, రిమ్స్, ఆర్టీసీ యూనియన్‌ల ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ యూనియన్ జెండా ఎగురవేశారు. ఏఐటీయూసీ, అనుబంధ యూనియన్ల నాయకులు దేవేందర్, రాజు, కాంతారావు, చిరంజీవి, నారాయణ రెడ్డి, చందు, ముజీబ్, ఖాసీం, శ్రీకాంత్, రవి, రమేశ్, సంగీత, సాంబయ్య, అఫ్రోజ్, మహేందర్, శంకర్, గణేశ్, నూరు, వెంకటయ్య, సురేందర్, కళాబాయి, లక్ష్మి పాల్గొన్నారు.
- సీపీఐ కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి పార్టీ జెండా ఎగురవేశారు. నాయకులు నళినీరెడ్డి, అరుణ్‌కుమార్, కృష్ణస్వామి, రాములు, అమీనాబేగం, నర్సింలు, వెంకటస్వామి, పొచ్చిరాం, ఫక్రుద్దీన్, గణేశ్ పాల్గొన్నారు.
- సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జిల్లా నాయకుడు జగన్‌సింగ్,



సీఐటీయూ అనుబంధ మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో..

నాయకులు సతీశ్, నితిన్, రాజు, సాయికుమార్, సురేశ్, రేణుక, మారుతి, అనిల్, వనిత, సోనాబాయి, సావిత్రి, విశాల్, వినోద, సత్యనారాయణ పాల్గొన్నారు.

**ఆదివాసీహక్కుల పోరాటకమిటీ ఆధ్వర్యంలో..**

ఆదిలాబాద్‌రూరల్: ఆదివాసీ హక్కుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కుమురం భీమ్ కాలనీలో కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సంఘం రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు గోడం గణేశ్ అరుణ పతకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్మిక వర్గం మేడే స్ఫూర్తిగా తమ హక్కుల కోసం ఉద్యమించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఎదుట టీఏజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యర్శి పూసం సచిన్ జెండా ఆవిష్కరించారు. కేంద్రం కార్పొరేట్ కంపెనీలు, యజమానులకు లాభమయ్యే విధంగా 12 గంటల పని విధానం తీసుకువచ్చేందుకు చేస్తున్న యత్నాలను మానుకోవాలన్నారు. సీఐటీయూ నాయకులు ఆనంద్, రత్నమాల, శోభ, నర్మద, శ్రీను పాలొన్నారు.

**గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో..**

గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో కేబీ కాంప్లెక్స్, అంగడిబజార్, ఎన్ఆర్ నగర్, పాత ఉట్నూర్, కొత్త బస్టాండ్, ఐటీడీఏ చౌరస్తా, తెలంగాణ చౌక్, నవోదయనగర్, హనుమాన్‌నగర్, పాత బస్టాండ్‌తోపాటు మండలంలోని గ్రామాల్లో జెండాలను ఆవిష్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాందాస్, నాయకులు జాదవ్ గణేష్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని లక్కారం పంచాయతీ కార్యాలయంలో కార్మికులను సన్మానించారు.

నేరడిగొండ: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఎర్ర జెండాలను ఆవిష్కరించారు.సీఐటీయూ మండల నాయకుడు మల్లేశ్, నాయకులు నక్క లక్ష్మణ్, గోవన్ సింగ్, అహ్మద్ పాల్గొన్నారు.

తాంసి: గోట్కూరిలో సీపీఐ ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది ప్రమోద్ కార్మికులకు హక్కులపై అవగాహన కల్పించారు. నాయకులు దేవదాస్, సట్వాజీ, కిష్టయ్య, రమేశ్, సురేశ్, ముత్తన్న, ఆశన్న పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండలకేంద్రంతోపాటు ముత్నూర్, దనోర గ్రామాల్లో మేడే నిర్వహించారు. మడావి నగేశ్, రవి, రమేశ్, శ్రావణ్, కాత్లే సంతోష్ ఉన్నారు.

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలో జరిగిన మేడే వేడుకల్లో సీఐటీయూ మండల అధ్యక్షులు తడ్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, హమాలీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. కార్మికులతో కలిసి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి జెండాలు ఆవిష్కరించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల చిన్నయ్య, జిల్లా కార్యదర్శి పవర్‌జితేందర్, హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు సుభాష్, ప్రధాన కార్యదర్శి భూమయ్య పాల్గొన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శ గంగయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

బేల: మండలకేంద్రంలోని శివాజీ చౌరస్తాలో ఏఐటీయూసీ సంఘం ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. ఏఐటీయూసీ జెండాను భవన నిర్మాణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు స్వామి ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు రావుత్ అశోక్, కార్యదర్శులు వెంకటి, రెహమతుల్లా, షరీఫ్ ఖాన్, పవన్, పారుక్, దినేష్, అమిత్, షంషోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



ఐఎఫ్‌టీయూ నాయకుల బైక్ ర్యాలీ



రిమ్స్ యూనియన్ వద్ద.. ఏఐటీయూసీ నేతలు



ఉట్నూర్‌లో జెండా ఆవిష్కరిస్తున్న పూసం సచిన్



నేరడిగొండ: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



ఆదిలాబాద్‌రూరల్: జెండా ఆవిష్కరిస్తున్న గణేశ్



బజార్‌హత్నూర్: జెండావిష్కరిస్తున్న శ్రీనివాస్



బేల: జెండావిష్కరిస్తున్న స్వామి



ఉట్నూర్‌రూరల్: జెండా ఆవిష్కరిస్తున్న రాందాస్



ఇచ్చోడ: జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

### 'అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారు'

ఆదిలాబాద్‌టౌన్: ప్రధాని మోదీ చేసిన అభివృద్ధిని చూసి యువత బీజేపీ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్‌తో కలిసి పట్టణంలోని ధోబి కాలనీలో బుధవారం గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ బీజేపీకి ఓటేయాలని అభ్యర్థించారు. మూడోసారి మోదీని ప్రధాని చేయాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ చరిత్ర ముగిసిందని, కాంగ్రెస్ అబద్ధపు హామీలతో ముందు కొస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు పార్టీలో చేరగా, వారికి కండువా కప్పి ఆహ్వానించారు. నాయకులు మున్న, మహేందర్, జ్యోతిరెడ్డి, దినేష్ మటోలియా, రఘుపతి, కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

### చెక్‌పోస్టు తనిఖీ

బోథ్: ఎన్నికల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎలక్షన్ పోలీస్ అబ్జర్వర్ రాజేష్ కుమార్ తెలిపారు. బుధవారం బోథ్‌లో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. అనంతరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును తనిఖీ చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీసులను ఆదేశించారు. ఎస్సై రాము, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

### ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన

ఇంద్రవెల్లి: మండలకేంద్రంలోని హనుమాన్ ఆలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాదాపూర్‌కు చెందిన నారాయణ మహరాజ్ ఆధ్వర్యంలో పూజలు చేసి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ప్రజాప్రతినిధులు హాజరై ఆలయంలో పూజలు చేశారు. గ్రామ పటేల్ మారుతి డొంగ్రె, గ్రామ పెద్దలు విశ్వనాథ్, ప్రకాశ్, దేవ్‌పూజే మారుతి, ఆడావ్ చంపత్‌రావ్, కేశావ్ ముస్లే, బాబు ముండే, కేంద్రే నాందేవ్, శ్రీకాంత్ పాటిల్ ఉన్నారు.

### ప్రారంభమైన సప్తాహం

ఇచ్చోడ: మండలంలోని జామిడిలో బుధవారం సప్తాహ కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ మహారాజ్‌లతో ఆధ్యాత్మిక ప్రవచనాలు కొనసాగనున్నాయి. అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

### దళితులను విడదీసే చర్యలు మానుకోవాలి

ఇచ్చోడ: దళితులను విడదీసే చర్యలను వెంటనే మానుకోవాలని మాల సంఘాల ఐక్య పోరాట సమితి అధ్యక్షుడు శాంతపురం రాజేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులు ఐక్యంగా ఉన్నారని, అనవసరంగా తమ స్వార్థ ప్రయోజనాల కోసం విడదీయాలని చూస్తున్నారని ఆరోపించారు. వారి ఐక్యతను దెబ్బతీసే పార్టీలను ఎన్నికల్లో బుద్ధి చెబుదామన్నారు. మహేశ్‌కుమార్, రాజశేఖర్, శివప్రసాద్, రాజేందర్, మైల వంశీ, రాకేశ్ పాల్గొన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్ చేసిందేమీ లేదు

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

నార్నూర్: బీజేపీ కాంగ్రెస్‌లు ప్రజలకు చేసిందేమీ లేదని పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్‌తో కలిసి ఆమె బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. గాంధీచౌక్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో 200 మంది వివిధ పార్టీల కార్యకర్తలు ఆమె సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేటికీ అమలు చేయడం లేదన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ, ప్రతీ మహిళకు రూ.2,500, రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుకు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు యునస్ అక్బని, సరస్వతి, జమున నాయక్, రూప్‌దేవ్, నాగోరావ్, సయ్యద్ ఖాసిం, రాథోడ్ సుభాష్ పాల్గొన్నారు.



ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

# ఓట్ల కోసం దేవుళ్లను రాజకీయాల్లోకి లాగొద్దు

- మాజీమంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: ఓట్ల కోసం దేవుళ్లను రాజకీయాల్లోకి లాగడాన్ని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మానుకోవాలని మాజీమంత్రి జోగు రామన్న అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని కుమ్మరిపేట్‌లో బుధవారం పర్యటించారు. గడప గడపకూ తిరుగుతూ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. పలుచోట్ల ఆయా కులవృత్తుల పనులు చేస్తూ ఓటర్లను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ బీసీలకు సీట్లు కేటాయించదని, మంత్రివర్గంలో చోటు కల్పించదన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ఉన్నత విద్య అందించేలా బీసీ గురుకులాలతోపాటు చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని తీర్మానం చేసిన ఏకైక వ్యక్తి మాజీ సీఎం కేసీఆర్ అని గుర్తుచేశారు. ప్రధాని మోదీ ఆదిలాబాద్ ప్రజలకు ఎలాంటి హామీలు ఇచ్చారో ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు అజయ్, సాజిదొద్దీన్, స్వరూప, మమత, పర్వీన్, అశోక్ స్వామి, నర్సింగ్, రవి, ప్రకాశ్, పవన్ నాయక్, ధర్మపాల్, కొండ గణేశ్, పందిరి భూమన్న, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రశ్నించే గొంతుకకు మద్దతివ్వండి**

ఆదిలాబాద్‌రూరల్: పార్లమెంట్‌లో ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకైన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుకు మద్దతు ఇవ్వాలని ఎంపీపీ గంద్రత్ రమేశ్ కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యాయన్నారు. పదేళ్ల పాలనలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని గుర్తించి ప్రజలు బీఆర్ఎస్‌కి మద్దతు ఇవ్వాలని కోరారు. నాయకులు కనక రమణ, సెవ్వా జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌టౌన్: కుట్టు మిషన్‌పై బట్టలు కుడుతూ ప్రచారం చేపడుతున్న జోగు రామన్న

**కాంగ్రెస్, బీజేపీలను నమ్మవద్దు**

ఇచ్చోడ: కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలను నమ్మొద్దని బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి అన్నారు. పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుకు మద్దతుగా మండలంలోని సాథ్‌నంబర్, దేవుల్‌నాయక్‌తాండ, రఘుగూడ గ్రామాల్లో బుధవారం గడప గడపకూ ప్రచారం చేపట్టారు. ముఖరా(బి) ఎంపీటీసీ గాడ్గే సుభాష్, నవేగావ్ మాజీ సర్పంచ్ పాండురంగ్, నాయకులు సాబీర్, మైసన్ చావుస్, మహేందర్‌రెడ్డి, గోనే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారం నమ్మొద్దు

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

నార్నూర్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణపై బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారం నమ్మొద్దని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ మండల అధ్యక్షుడు లోఖండే దేవురావు నివాసం వద్ద బుధవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతం..దుకాణ్ బంద్ అని ఆ పార్టీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. ఆత్రం సక్కు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ క్రిస్టియన్ అంటూ బీజేపీ ఎంపీ అభ్యర్థి నగేశ్ చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. నగేశ్ ఎప్పుడైన ఆదివాసీ సంప్రదాయమైన ధోతి రుమాల్ కట్టావా అని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ ప్రధాని చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆత్రం సుగుణను భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. సమావేశంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యామ్‌నాయక్, పార్టీ అధ్యక్షుడు లోఖండే దేవురావు, ఎంపీటీసీ పరమేశ్వర్, పీఏసీఎస్ డైరెక్టర్ కాంతారావు దుర్గే, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్, నాయకులు షేక్ దాదే అలీ పాల్గొన్నారు.



నార్నూర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మబొజ్జు

**సుగుణ గెలుపుతోనే అభివృద్ధి**

కైలాస్‌నగర్: ప్రజాసేవలో ముందున్న సుగుణక్కను ఆదిలాబాద్ ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తారని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డు, దస్నాపూర్ కాలనీల్లో సుగుణకు మద్దతుగా బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో అంశాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు వివరిస్తూ పార్టీకి ఓటేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా పాలనలో అనేక సంక్షేమ పథకాలను రేవంత్‌రెడ్డి సర్కారు అమలు చేస్తుందన్నారు. యువజన జిల్లా అధ్యక్షుడు సాయి చరణ్‌గౌడ్, మావల మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

తాంసి: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. పొన్నారిలో పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. నాయకులు సంతోష్, నారాయణ, లింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, రామన్న యాదవ్, గంగన్న పాల్గొన్నారు.



కైలాస్‌నగర్: ఓటును అభ్యర్థిస్తున్న నాయకులు

నేరడిగొండ: కుమారి, కుప్టి, తర్నం గ్రామాల్లో కాంగ్రెస్ మండల కన్వీనర్ ఆడే వసంతరావు పర్యటించారు. ఇంటింటా తిరుగుతూ పార్టీ ఎంపీ అభ్యర్థి సుగుణను గెలిపించాలని కోరారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రఫుల్ చందర్‌రెడ్డి, నాయకులు రాజశేఖర్ రెడ్డి, కపిల్‌దేవ్ జాదవ్, మురళీగౌడ్, రవి, శంకర్, నవీన్, రాజుగౌడ్, బ్రహ్మం, నారాయణ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ గంగారం, యాదవ్, గంగాప్రసాద్, శంకర్ పాల్గొన్నారు.

### బట్టలు ఇస్త్రీ చేస్తూ ప్రచారం

ఉట్నూర్‌రూరల్: లక్కారం గ్రామంలోని ఓ లాండ్రీ షాపులో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు బట్టలు ఇస్త్రీ చేస్తూ బుధవారం ప్రచారం చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఓ అవ్వతో ముచ్చటిస్తూ త్వరలో రూ.4 వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు. నాయకులు దూట రాజేశ్వర్, సాదిక్, గంగరాజుల్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



### 'బీజేపీని గెలిపించాలి'

బజార్‌హత్నూర్: బీజేపీ ఎంపీ అభ్యర్థి గొడం నగేశ్ గెలిపించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పతాంగే బ్రహ్మానంద్ కోరారు. మండలంలోని పిప్రి గ్రామంలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తాంసి జెడ్పీటీసీ రాజు, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఉన్నారు.

ఇంద్రవెల్లి: బీజేపీ ఎంపీ అభ్యర్థి నగేశ్‌ను గెలిపించాలని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ కోరారు. మండలంలోని సమాక, తుమ్మగూడల్లో బుధవారం ఆయన ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. రాజలింగు, నాయకులు ఉన్నారు.

నేరడిగొండ: మండలంలోని బుద్దికొండ, రాజులతాండ, లఖంపూర్, లఖంపూర్ రాయ్ సెంటర్ గ్రామాలతోపాటు నేరడిగొండ శబరిమాత కాలనీలో బీజేపీ నేతలు ప్రచారం చేపట్టారు. సంతోష్ సింగ్, రాఘవులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: గేర్జం, జామిడి గ్రామాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతాంగే బ్రహ్మానందం బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మాదవ్ అమ్టె, నారాయణ, దామోదర్, మహేందర్, రమేశ్‌రెడ్డి ఉన్నారు.